అక్రమ పార్కింగ్‌తో ఇబ్బందులు

- నిత్యం అమీర్‌పేట్ -బల్కంపేట్ రోడ్డులో ట్రాఫిక్‌తో సతమతం
- చూసీచూడనట్లు ట్రాఫిక్ పోలీసులు తీరు
- ట్రాఫిక్ రద్దీపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్

అమీర్‌పేట్‌లో ఫుట్ పాత్, రోడ్డుకు అడ్డంగా నిలిపిన వాహనాలు

ఫుట్‌పాత్‌ను ఆక్రమించి అడ్డదిడ్డంగా నిలిపిన వాహనాలు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 18: అమీర్‌పేట్ – బల్కంపేట్ రోడ్డులో అక్రమ పార్కింగ్‌తో ప్రతి రోజూ తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, టీ స్టాళ్లు, వ్యాపార సముదాయలకు వచ్చే వాహనదారులు తమ బైకులు, కార్లను రోడ్డుమీదే నిలిపి గంటల తరబడి నిలుపుతుండటంతో ట్రాఫిక్ రద్దీగా మారుతుంది. బాలానగర్ వైపు నుంచి అమీర్‌పేట్ వైపునకు రాకపోకలు సాగించే ఈ రోడ్డులో ఇష్టానుసారంగా వాహనాలను అడ్డదిడ్డంగా ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. హోటళ్ల నుంచి నెలవారీగా మామూళ్లు అందుతుండటంతోనే ట్రాఫిక్ పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే వాహనదారులు, ప్రజలు నుంచి విమర్శలు వస్తున్నాయి. గతంలో ఈ రోడ్డు అధ్వాన్నంగా మారడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సిమెంట్ రోడ్డును నిర్మించడం జరిగింది. రోడ్డు నిర్మించినప్పటికీ వాహనాలు ముందుకు కదల్లేని పరిస్థితి ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు.. కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నారు. అలాగే ఎస్ఆర్‌నగర్ కమ్యూనిటీ హాలు నుంచి బీకేగూడ వార్డు కార్యాలయం వైపునకు వెళ్లే రోడ్డులో కూడా వాహనాల అక్రమ పార్కింగ్‌తో జనం అగచాట్లు పడుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. బీకెగూడ సీనియర్ సిటిజన్స్ కార్యాలయం సమీపంలోని హోటల్ వద్ద బైకులు, కార్లను ఆపి హోటల్లోకి వెళ్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుంది. ఇప్పటికైనా ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు స్పందించి అక్రమ పార్కింగ్‌కు చెక్ పెట్టి.. ట్రాఫిక్ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

కార్మికులను ఆదుకోవాలి

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి18: అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా ప్రభుత్వ శాఖల్లోని వివిధ విభాగాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తూ.. చాలిచాలని వేతనాలు పొందుతూ జీవనం సాగిస్తున్న కార్మికులను ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు.

రాజీవ్‌నగర్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్

రాజీవ్‌నగర్ పార్కులో చెత్తను తొలగిస్తున్న కాలనీవాసులు

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 18: ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్‌నగర్‌లో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 'స్వచ్ఛ సర్వేక్షణ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పార్కు-1లో చెత్తా చెదారాలను తొలగించి అక్కడి నుంచి తరలించారు. ఇక నుంచి ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు కృష్ణశర్మ తెలపారు. కాలనీలోని అన్ని పార్కులతో పాటు పబ్లిక్ స్థలాల్లో పారిశుద్ధ్యం నెలకొనే విధంగా అందరి సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. కృష్ణశర్మతో పాటు సంక్షేమ సంఘం అధ్యక్షుడు వినయ్‌సాగర్, ఉపాధ్యక్షుడు భుజంగారావు, పార్కుల కన్వీనర్ బద్రుద్దీన్, పెన్షనర్స్ అసోసియేషన్‌కు చెందిన లక్ష్మీకుమారి, వాకర్స్ అసోసియేషన్ తరపున ముసలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు కుటుంబాన్ని సైతం మరిచిపోతారు

టీఎంకేజేఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రముఖ మెజీషియన్ సామల వేణు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మెజీషియన్ సామల వేణు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 18: జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వరిస్తూ కుటుంబాన్ని సైతం మరిచిపోతారని ప్రముఖ మెజీషియన్ సామల వేణు అన్నారు. 'తెలంగాణ మున్నూరుకాపుల జర్నలిస్టు ఫోరం' నూతన సంవత్సరం క్యాలెండర్, మూన్నూరుకాపు యూత్ ఫోర్స్ స్టిక్కర్ల ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ అధ్యక్షతన ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా సామల వేణు మాట్లాడుతూ.. మూన్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్రంలోని జర్నలిస్టుల పక్షాన నిలబడి వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, సీనియర్ జర్నలిస్టులు తులైల శ్రీనివాస్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్, టీఎంకేజేఎఫ్ హైదరాబాద్, నల్గొండ, కరీంనగర్, సూర్యపేట జిల్లాల అధ్యక్షులు పగడాల అరుణ్ కుమార్, తుడి జనార్ధన్, వేల్పుల శ్రీనివాస్, వీరాంజనేయులు, మున్నూరుకాపు (కాపు) విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు మేనేజింగ్ ట్రస్టీ ఆకుల వి.పాండురంగారావు, ట్రస్టీలు మంద సూర్యప్రకాశ్, నిమ్మశంకర్, చంద్రశేఖర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాలశ్రీనివాస్, సుంకరి రామూర్తి, ఆకుల రవీందర్, రంజిత్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఆభూతి శ్రీనివాస్, ఇప్ప రాకేశ్ పటేల్, యూత్ ఫోర్స్ నాయకులు తోట సాయిచరణ్, అభిషేక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బోయిగూడలో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు

గ్యార్వీ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత, బీఆర్ఎస్ నాయకులు, నిర్వాహకులు

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 18 : బోయిగూడలోని కళారంగ్ కాలనీలో ఉన్న 'గౌస్-ఏ-పాక్' చిల్లా వద్ద ఆదివారం 31వ వార్షికోత్సవాలు, గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు నిర్వహించారు. 10వ నంబర్ ప్లాట్ ఫామ్ వద్ద ఉన్న దర్గా నుంచి ఒంటెలపై పవిత్ర జెండాను ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం నిర్వాహకులు మహ్మద్ అస్లమ్, ఉమరుద్దీన్, జావెద్‌ల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, బీఆర్ఎస్ ఇన్‌చార్జి జి.పవన్‌కుమార్ గౌడ్, నాయకులు కే.లక్ష్మీపతి హాజరయ్యారు. బస్తీ అధ్యక్షుడు మహ్మద్ గౌస్, ఉమరుద్దీన్, అల్తాఫ్, ముర్తుజా, విజయ్, గౌసియా బేగం, కళావతి, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుస్తులు అందజేత

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 18 : పద్మారావు నగర్‌కు చెందిన 'స్కై ఫౌండేషన్' ఆధ్వర్యంలో రోడ్ల పక్కన ఉంటున్న వృద్ధులను, అభాగ్యులను, దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించి వారికి దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఆదివారం సభ్యులతో కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో వ్యాన్‌లో తిరుగుతూ దుస్తులు, బిస్కెట్లు, తాగునీటి ప్యాకెట్లను, అనారోగ్యంతో ఉన్న వారికి కట్టుకట్టి, ప్రథమ చికిత్స అందించి మందులను కూడా అందజేశామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. ప్రతి నెల రెండు, 4వ ఆది వారాల్లో అన్నదానం చేస్తున్నామన్నారు.

ఎమ్మెల్యే సంతాపం

సతీశ్‌నాయర్ గురుస్వామి మృతికి సంతాపం తెలుపుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 18: శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామానికి చెందిన సతీశ్‌నాయర్ గురుస్వామి(70) ఆనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ఆయన స్వగృహానికి చేరుకొని సంతాపం తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గణేశ్‌గుప్త, శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటి చైర్మన్ వెంకటేశ్ గౌడ్, సహకార సంఘం చైర్మన్ శ్రావణ్‌గౌడ్, నీరటి రాజుముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, గూడల కృష్ణగౌడ్, కిరణ్‌గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

ఆస్తిపన్ను వసూలుకు స్పెషల్ డ్రైవ్

యూసుఫ్‌గూడ సర్కిల్ టార్గెట్ రూ.33.73 కోట్లు



యూసుఫ్‌గూడలో ప్రత్యేక బృందాలతో కలిసి ఆస్తిపన్ను వసూలు చేస్తున్న ఎఎంనీలు కమల్, బాల్‌రాజ్. (ఫైల్)

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 18: ఆస్తిపన్ను వసూలుకు అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. ఈ ఏడాది ఆస్తిపన్ను చెల్లింపులకు గత డిసెంబర్ 31తో గడువు ముగియడంతో చెల్లింపుదారులకు జనవరి నుంచి 2 శాతం అదనపు వడ్డీ భారం పడుతుండడంపై ఇంటింటికీ అవగాహన చేపడుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపులకు మార్చి 31తో అంతిమంగా గడువు ముగియనుండడంతో ఆస్తిపన్ను వసూలును అధికారులు వేగవంతం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ 19వ సర్కిల్‌లోని యూసుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, వెంగళరావునగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్‌లలో బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లతో జీహెచ్ఎంసీ ప్రత్యేక బృందాలు ఆస్తిపన్ను వసూలు చేపడుతున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఆయా బృందాలతో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కమల్, ఇన్‌చార్జి ఎఎంనీ బాల్‌రాజ్ ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారు. ఈ ఏడాది రూ.33.73 కోట్ల ఆస్తిపన్ను వసూలు లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. ఆస్తిపన్ను సకాలంలో చెల్లించకుంటే చర్యలు తీసుకుంటామని, మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేస్తున్నామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బండ్లగూడ, ఫిబ్రవరి 18: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా కోరని ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా కోరని రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, సంయుక్త కార్యదర్శి నరేష్, కోశాధికారిగా చందును ఎనుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, సభ్యులు ఎంతో నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు నిరంతరం కష్టపడాలి

ప్రాజెక్టు ఎక్స్‌పోలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 18: విద్యార్థుల తమ లక్ష్యాలను నిర్దేశించుకోని వాటిని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని మహవీర్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి సురేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కేశవ మెమోరియల్ ఇన్సిటిట్యూట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎఓస్.పద్మజా, కళాశాల సంయుక్త కార్యదర్శి సంరెడ్డి ధనుంజయ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషాశ్రీ, ఐఐసీ కోఆర్డినేటర్ వి.వి.ప్రతిభాభారతీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

విజయలక్ష్మి (ఫైల్)

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 18: యువతి అదృశ్యమైన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనాథ్ కథనం ప్రకారం.. మండలంలోని బహదూర్‌గూడ గ్రామానికి చెందిన ఏర్పుల లక్ష్మమ్మ ఆమె భర్త ఇద్దరు కలిసి రోజువారీ కూలీపనికి 15 తేదీన ఉదయం వెళ్లి.. సాయంత్రం వచ్చి చూడగా వారి కూతురు విజయలక్ష్మి (19)తో పాటు ఇంట్లో బంగారం, వెండి కూడా కనిపించలేదు. దీంతో వారు చుట్టు పక్కల, పలు చోట్ల వెతికిన ఫలితం లేదు. 15వ తేదీ మధ్యాహ్నం విజయలక్ష్మి ఓ బ్యాగు తీసుకొని ఆటోలో వెళ్లినట్లు చుట్టు పక్కల వారు తెలిపిన్నట్లు వారు వివరించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆదివారం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనాథ్ వెల్లడించారు.

నేటి నుంచి కుస్తీ పోటీలు

కార్వాన్, ఫిబ్రవరి 18: ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని హిందూవాహిని ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహించే శివాజీ కేసరి టైటిల్ 11వ కుస్తీ పోటీలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు గోవర్ధన్ పహిల్వాన్ తెలిపారు. 400 మందికి పైగా మల్లయోధులు తమ పేర్లను ఆదివారం స్టేడియం ప్రాంగణం లో నమోదు చేసుకున్నారు. రాజలింగ య్య కబడ్డీ స్టేడియంలో 19వ తేదీ నుండి 21 మంగళవారం రాత్రి వరకు నిర్వహించే పోటీల్లో టైటిల్ పోరు 21న రాత్రికి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. జూనియర్ కేటగిరీలో 32-46 కేజీలు, సీనియర్ కేటగిరిలో 50-80, సూపర్ వెయిట్ విభాగంలో 86 నుంచి ఆ పైన బరువున్న వారు పోటీ పడతారు. బాలికల కోసం 40-45 తో పాటు 50-55 కేజీల విభాగంలో పోటీ ఉంటుంది. బాల కేసరి టైటిల్ కోసం 50-55 కేజీల వారు అర్హులు అని తెలిపారు. ఛత్రపతి శివాజీ టైటిల్ కోసం 75-100 కేజీల అర్హత.. కాగా మల్లయోధులు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కుస్తీ పోటీల నిర్వాహకులు వినోద్, నితేష్, రాము, నాగేశ్, రోహిత్ పాల్గొన్నారు.

చింతలపూడి త్రినాథ్‌రావుకు సన్మానం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 : అంతర్జాతీయ గానకళారత్న చింతలపూడి త్రినాథ్‌రావుకు గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆదివారం త్యాగరాయగానసభలో సన్మానించారు. మల్లెల కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు మల్లెల వసుంధర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అతిథులుగా వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ డాక్టర్ వంశీరామరాజు, వి.రవిబాబు, మోటివేషన్ స్పీకర్ తనికెళ్ల రామకృష్ణ, శ్రీరామసాంస్కృతిక సేవా సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్ హాజరయ్యారు.

సింగాడకుంట బస్తీ అధ్యక్షుడిగా మహ్మద్ ఎజాజ్

మహ్మద్ ఎజాజ్‌కు నియామక పత్రం అందజేస్తున్న సింగాడకుంట బస్తీపెద్దలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 18: బంజారాహిల్స్ రోడ్ నం.11లోని సింగాడకుంట బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మహ్మద్ ఎజాజ్ ఎన్నికయ్యారు. ఆదివారం నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరిరోజు కావడంతో కేవలం ఎజాజ్ మాత్రమే నామినేషన్ వేయడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. బస్తీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తామని, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని ఎజాజ్ తెలిపారు. ఈ మేరకు నియామకపత్రాన్ని బస్తీ కమిటీ సలహాదారులు బి.నర్సింహ, వై.శంకర్ ఆయనకు అందజేశారు.

సీలింగ్ భూమిలో అక్రమ నిర్మాణాలు ?

చౌదర్‌గూడలో సీలింగ్ భూమిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 18: శంషాబాద్ మండలంలోని చౌదర్‌గూడ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 14, 15, 16, 17లో ఉన్న సీలింగ్‌భూమిలో కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని నిరుపేదలకు గతంలో ఇందిరమ్మ పేరులో ఇండ్ల స్థలాలు ఇచ్చారని, వాటిని అనుకొని ఉన్న సీలింగ్ భూమిపై కొందరు వ్యక్తులు అందులో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. సీలింగ్ భూమి కబ్జా చేయడమే కాకుండా నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారుల వివరణ కోసం ప్రయత్నించగా వారు ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు.

కొలిచిన వారికి కొంగు బంగారం సమక్క సారక్క

- 23, 24వ తేదీల్లో రాజేంద్రనగర్‌లో అమ్మవార్ల జాతరకు ఘనంగా ఏర్పాట్లు
- మేడారం జాతర వలే ఇక్కడ పూజలు..

రాజేంద్రనగర్‌లో రంగులు దిద్దుకుంటున్న సమ్మక్క సారక్క దేవాలయం

బండ్లగూడ, ఫిబ్రవరి 18: కొలిచిన వారికి కొంగు బంగారంగా ప్రసిద్ధి చెందిన 'సమక్క సారక్క' పండుగను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో జరుపుకునేందుకు నిర్వహకులు అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. రాజేంద్రనగర్‌లోని మానస హిల్స్ వెళ్లె దారిలో వెలిసిన 'సమక్క సారక్క' దేవాలయంలో మేడారం జాతర రోజే ఇక్కడ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగకు వారం రోజుల ముందు నుంచే ఏర్పాటు చేస్తారు. అమ్మవారి దేవాలయాలకు రంగులు అద్దడం, దేవాలయం పరిసరా ప్రాంతాల్లో వెలిసిన పిచ్చి మొక్కలను తొలగించి రోడ్లును ఏర్పాటు చేస్తారు. ప్రతి ఏడాది మాఘమాసం పున్నంరోజున అమ్మవార్లను ఎదుర్కోలు తీసుకువచ్చి గద్దెపై నిలుపుతారు. ఈ నెల 23, 24 తేదీల్లో ఈ పండుగను నిర్వహిస్తున్నారు. కిస్మత్‌పూర్ గ్రామానికి చెందిన నీరుడు చంద్రకుమార్ కుటుంబ సభ్యులు ఇక్కడ పూజారులుగా వ్యవహరిస్తుంటారు. మేడారంలో జాతర వలే ఇక్కడ వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించడం అనవాతీగా వస్తుందని స్థానికులు చెబుతున్నారు. బంగారం(బెలం)తో అమ్మవారికి పూజా కార్యాక్రమాలు చేయడం జరుగుతుందని, ప్రతి ఏడాది నిర్వహించే ఈ జాతర వేడుకలకు రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాలతో పాటు రంగారెడ్డి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి మొక్కులను తీర్చుకుంటారు. ఈ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటారు. భోజనం, తాగునీటి వసతితో పాటు ఎండ తగలకుండా టెంట్లను కూడా ఏర్పాట్లు చేస్తారు.

17 ఏండ్లుగా నిర్వహిస్తున్నాం..

రాజేంద్రనగర్ మానస హిల్స్ దారిలో వెలిసిన సమ్మక్క సారలమ్మ దేవాలయంలో గత 17 ఏండ్లుగా ఇక్కడ పూజలు నిర్వహిస్తున్నాం. వేలాది సంఖ్యలో వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. జాతరకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక నాయకులు కూడా వస్తారు. అందుకు తగిన చర్యలు చేపట్టాం. ఈసారి భక్తులు పెద్ద ఎత్తున వస్తారని ఆశిస్తున్నాం.

- చంద్రకుమార్, నిర్వాహకుడు

మ్యాన్ హోళ్ల మూతలు మాయం

దొంగతనమా.. సిబ్బంది తొలగించారా..?

ఖైరతాబాద్, ఫిబ్రవరి 18: నగరంలోని ఓ ప్రధాన కూడలిలో మూడు మ్యాన్‌హోల్ మూతలు కనిపించకుండా పోయాయి. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. గన్‌పార్కు వద్ద మూడు మ్యాన్ హోల్ మూతలు కనిపించకుండాపోయాయని, అక్కడి సెక్యూరిటీ సిబ్బంది ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఒక్కో మూత బరువు సుమారు 30 కేజీలకు పైగానే ఉంటుంది. ఎవరైనా దొంగలించి ఉంటారా లేక మరమ్మతుల కోసం సిబ్బంది ఎక్కడికైనా తరలించారా అన్నది తెలియాల్సి ఉంది. సోమవారం జలమండలి, జీహెచ్ఎంసీ సిబ్బందిని విచారిస్తామని, ఒకవేళ సిబ్బంది తరలించకుంటే జరిగిన దొంగతనంపై దర్యాప్తు చేస్తామని సైఫాబాద్ సీఐ రాఘవేందర్ వెల్లడించారు.

ల్యాప్‌టాప్ చోరీ

బంజారాహిల్స్, ఫిబ్రవరి 18: గుర్తుతెలియని వ్యక్తి ఓ ఇంట్లోకి ప్రవేశించి ల్యాప్‌టాప్‌ను తస్కరించిన ఘటన ఆదివారం ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఫిలింనగర్ రోడ్ నం 86లోని ఓ ఇంట్లో ఆదివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించి, హాల్‌లో ఉన్న లెనోవా ల్యాప్‌టాప్‌ను తస్కరించి ఉడాయించాడు. ఈ మేరకు బాధితుడు విజయకుమార్ రెడ్డి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆల్ ఇండి యా పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ రామారావు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సిటీ డివిజన్ సమావేశం ఆదివారం అశోక్‌నగర్‌లో సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో అసోసియేషన్ ప్రదానకార్యదర్శి ఎండీ జలాలుద్దీన్, సిటీ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాశ్, కార్యదర్శి కృష్ణభగవాన్, పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మధు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ సభలో పాల్గొన్న ఉద్యోగులు

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 18 : ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ జి.నిర్మల ప్రభుత్వాన్ని కోరారు. తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ రూపొందించిన 2024 డైరీ ఆవిష్కరణ సభ ఆదివారం జరిగింది. ఆరేండ్లుగా అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా సేవలందించిన చిల్లగాని సంపత్‌కుమార్ స్వామి, కోశాధికారి గడ్డం బాల స్వామిని ఉద్యోగులు సన్మానించారు. సంఘం నూతన అధ్యక్షురాలిగా జి.నిర్మల, ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.కె.రాజు ఎన్నికైనారు. కార్యక్రమంలో హెచ్ అండ్ టీ ఫోరం అధ్యక్షుడు తత్వానంద చారి, రాథోడ్ సుజాత, హతీరాం నాయక్, ఎం. రామచంద్రం పాల్గొన్నారు.

PUBLIC CAUTION NOTICE

The General Public and all concerned in particular are hereby called upon to take the Caution Notice that, my client **SRI. MANDALA SHIVA S/o. MANDALA KRISHNA,** Aged 31 years, Occ: Business, R/o. H.No.13-4-576/16, Ganga Nagar, Sabjimandi, Asif Nagar Mandal, Hyderabad, TS-500067 has entered into an Agreement of sale Dated 9th Nov 2023 with **Sri. MONDAGIRI SWAMY** and **SMT. MONDAGIRI MAHADEVI** both husband and wife R/o. H.No. 13-3-1050/42/A/1, Gangaputra Nagar, Jiyaguda, Hyderabad. TS- 500067 **relating to all that the Open Plot No. 13 in Sy.No. 144 & 145, admeasuring an extent of 219.77 Square Yards (OR) 183.72 Square Meters, Situated at: Attapur Village, GHMC Rajendra Nagar Circle, Ranga Reddy District, T.S.,.** covered by various boundaries herein after referred to as Agreement Schedule Property.

Our client came to know that the said **Sri. MONDAGIRI SWAMY** and **SMT. MONDAGIRI MAHADEVI** are attempting to alienate the above stated Agreement Schedule Property fraudulently, illegally and unilaterally by suppressing the existence of Agreement of sale in order to cause wrongful loss to my client without his knowledge and the same is against the terms stipulated in the said Agreement of sale that is subsisting and a legal notice is already issued to the said persons for specific performance of Agreement.

Therefore, by this notice it is here by informs to the Public at large not to deal with or enter into any transaction/s, Agreement/s, Transfer/s, Assignment's, lease, understanding whatsoever of nature in respect of the Agreement Schedule Property or any part thereof in order to avoid multiplicity of the litigation and to avoid the loss to innocent purchasers. Despite this Public caution notice if any person/body/entity enter into any such transactions relating to the Agreement Schedule Property whatsoever of nature, the same shall not be bind on our client and/or on the Agreement Schedule Property and the same shall be treated as illegal and arbitrary and the same is